


www.manavaarthamirror.com
మన
# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక
మంగళవారం
25 ఆగస్టు 2026
సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

# తెలంగాణపై కేంద్రం వివక్ష

## అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరణపై సీఎం రేవంత్

**4 కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానమని వ్యాఖ్య**

**గుజరాత్ సీఎం పర్యటనలకు అనుమతించి ఎలా ఇచ్చారు?**

**తెలంగాణ రైజింగ్--2047 లక్ష్యాల అమలును ఎవరూ అడ్డుకోలేరు**

**ప్రపంచస్థాయి వర్సిటీలను హైదరాబాద్‌కు తీసుకురావడమే లక్ష్యం**

**కేంద్ర నిర్ణయంపై కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటులో పోరాడతారు**

**సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం వ్యవహరిస్తోంది : సీఎం రేవంత్**



హైదరాబాద్: అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తనకు వ్యక్తిగతంగా అనుమతి నిరాకరించడం కాదని.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానమని వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, విద్య, క్రీడల కోసం సీఎం హోదాలో చేపట్టిన పర్యటనను అడ్డుకోవడం ద్వారా తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపించిందని ఆరోపించారు. తన పర్యటనను అడ్డుకున్నా తెలంగాణ రైజింగ్--2047 లక్ష్యాలను మాత్రం ఆపలేరని స్పష్టం చేశారు. ఈ అంశాన్ని కాంగ్రెస్ అగ్రనేతలు పార్లమెంటులో లేవనెత్తుతారని వెల్లడించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, సీతక్కతో పాటు పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు,

(మిగతా 2వ పేజీలో)

> "నా పర్యటనను అడ్డుకోవచ్చు.. కానీ తెలంగాణ అభివృద్ధి లక్ష్యాలను ఆపలేరు. పెట్టుబడులు, విద్యా సంస్థలు, ఉద్యోగ అవకాశాల కోసం మా ప్రయత్నాలు కొనసాగుతాయి. తెలంగాణ రైజింగ్--2047 లక్ష్యాన్ని సాధించే విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు."



## విజయ్ సర్కార్ భారీ ప్రకటనలు..

### ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు



## అగ్రరాజ్యంలో మరో విషాదం

### హైదరాబాద్ యువకుడిని బలిగొన్న ఉద్యోగ వేట



## రైతు నాయకుడు సారంపల్లి మృతి

**88 ఏళ్ల వయసులో గుండెపోటుతో కన్నుమూత**

**రైతు హక్కుల కోసం జీవితాంతం పోరాటం**

**ఏఐకేఎస్ జాతీయ ఉపాధ్యక్షుడిగా సేవలు**

**సీపీఎం సీనియర్ నేతగా కీలక బాధ్యతలు**

**సాధారణ జీవనశైలితో ప్రజలకు చేరువ**

**మల్లారెడ్డి మృతికి రేవంత్, కేసీఆర్ సంతాపం**

## కుమార్తెను ప్రియుడితో హతమార్చిన తండ్రి

**కారు డిక్కీలో మహిళ మృతదేహం కలకలం**

**తండ్రి ఆదేశాలతోనే హత్య చేసిన ప్రియుడు**

**పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేయడంతో వివాదం**

**కుమార్తె వల్ల పరువు పోతోందంటూ ఆగ్రహం**

**గొంతు నులిమి హత్య చేసిన నిందితుడు**

**పాతిపెట్టే యత్నంలో వెలుగులోకి ఘటన**



# మేదర కులస్తులకు ఆసరా పింఛన్ వర్తింప చేయాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 24

తరతరాలుగా వెదురు వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న మేదర (మహేంద్ర) కులం నేడు అస్తిత్వ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందని, ప్లాస్టిక్ దెబ్బకు వృత్తి కుదేలవ్వడంతో పూట గడవడమే భారంగా మారిందని, ప్రభుత్వం ఆసరా పింఛన్ వర్తింపజేసి ఆదుకోవాలని రాయికల్ మండల మహేంద్ర సంఘం అధ్యక్షులు సిలివేరి సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జగిత్యాల జిల్లా రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో నోడల్ అధికారి, ఎంపీడీవో బింగి చిరంజీవికి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేము బీసీ-ఏ కేటగిరీలో అత్యంత వెనుకబడిన వారమని, మా తాత ముత్తాతల కాలం నుండి వెదురుతో బుట్టలు, గంపలు, చాటలు, తడకలు, పండుగలకు కావాల్సిన అలంకరణ సామాగ్రి తయారు చేస్తూ, వాటిని నెత్తిన పెట్టుకొని గ్రామ గ్రామాన తిరుగుతూ అమ్ముకుంటూ జీవిస్తున్నామని అన్నారు. ఇది కేవలం వృత్తి కాదు, పర్యావరణాన్ని కాపాడే చేతి వృత్తి అని, కానీ నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, మార్కెట్లోకి ప్లాస్టిక్, స్టీల్, ఫైబర్ వస్తువులు వచ్చాక మా చేతితో చేసిన వస్తువులను ఎవరూ కొనడం లేదని, నేడు రోజుకు రూ.100-150 కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పైగా అటవీ చట్టాలు కఠినతరం కావడంతో వెదురు కోసం 15-20 కిలోమీటర్లు అడవిలోకి కాలినడకన వెళ్లాలని, అటవీ అధికారుల భయం ఒకవైపు, వయసు పైబడిన వృద్ధులు ఆ బరువును మోసుకురావడం మరోవైపు నరకంగా మారిందని వాపోయారు. మాలో 45 ఏళ్లు దాటిన వారెవరూ కష్టం చేసే స్థితిలో లేరని, వికలాంగులు, ఒంటరి మహిళల పరిస్థితి మరీ దయనీయంగా మారిందని, పిల్లల చదువులు, ఆస్పత్రి



ఖర్చులకు అప్పులు చేయాల్సి వస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం గౌడన్నలకు, చేనేత సోదరులకు 50 ఏళ్లకే రూ.2016 ఆసరా పింఛన్ ఇచ్చి ఆదుకుంటోందని, అదే తరహాలో కనుమరుగవుతున్న మా మేదర కుల వృత్తిని కూడా గుర్తించి, మాకు కూడా ఆసరా పింఛన్ వర్తింపజేయాలి" అని ఆయన కోరారు. తమ వినతిని జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పంపి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శనిగరపు రాజనర్సయ్య, ప్రమోద్, రంజిత్, చింత రాజేశం, నర్సయ్య, సిలివేరి ప్రశాంత్, శ్రీనివాస్, పిల్లి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అనేక మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారు

**- యుద్ధ ప్రాతిపదికన ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలి- ఆంగోత్ కృష్ణ నాయక్**

మహేశ్వరం మన వార్త మిర్రర్ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలులో వ్యవహరిస్తున్న నిర్లక్ష్యపూరిత విధానంతో లక్షలాది విద్యార్థులు, వందలాది మంది కళాశాలల యాజమాన్యాలు మానసిక క్షోభను అనుభవిస్తున్నారు అని అన్నారు మహేశ్వరం మండల భారతీయ జనతా పార్టీ ఎస్టి మోర్చా అధ్యక్షులు ఆంగోత్ కృష్ణ నాయక్ రాష్ట్రంలో ఇంటర్ నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ వంటి కోర్సులను చదువుతున్న దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారు. గత ప్రభుత్వం గానీ, ప్రస్తుతమున్న ప్రభుత్వం కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకపోవడంవల్ల దాదాపు రూ.7,500 కోట్లకుపైగా బకాయిలు పేరుకు పోయాయని అన్నారు.ఇది రాష్ట్ర విద్యావ్యవస్థకే పెనుసవాల్ గా మారే పరిస్థితులను సృష్టిస్తోంది.ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సంవత్సరాల తరబడి చెల్లించకపోవడంతో కాలేజీలు నడవాలంటే ఫీజు రీయింబర్స్‌మెంట్ భారాన్ని విద్యార్థులే మోయాలని, లేనిపక్షంలో సర్టిఫికెట్లు ఇవ్వబోమని యాజమాన్యాలు తెగేసి చెబుతుండటంవల్ల సామాన్య, బడుగు బలహీనవర్గాల విద్యార్థులు అనేక మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారు.యుద్ధ ప్రాతిపదికన తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పూర్తిగా విడుదల చేయాలి ఉన్నారు.



# తాజ్ పూర్ గ్రామంలో ఘనంగా బీరప్ప బోనాల మహోత్సవం.!

**-ఒగ్గు కళాకారుల డప్పు, డోలు వాయిద్యాలు, శివసత్తుల పూనకాలతో అంగరంగ వైభవంగా బోనాల మహోత్సవం.!**

**-ఆరాధ్య దైవమైన బీరప్ప స్వామికి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్న జనం.!**



యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ ఆర్. సంతోష- శ్రీనివాస్ ఆధ్వర్యంలో కురుమ, యాదవ కులస్తుల ఆరాధ్య దైవమైన బీరప్ప బోనాల మహోత్సవాన్ని



భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు పసుపు, కుంకుమ, వేప ఆకులతో అలంకరించిన బోనాల కొండలను తలపై ఎత్తుకొని ఊరేగింపుగా ఆలయానికి వెళ్లారు. సంస్కృతిక ప్రదర్శనలు ఒగ్గు కళాకారుల డప్పు, డోలు వాయిద్యాలు, శివసత్తుల పూనకాల తో పోతరాజుల విన్యాసాలు ఈ ఉత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు స్వామివారికి నైవేద్యం సమర్పించి తమ కోరికలు తీర్చాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజ్ పూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, కురుమ, గొల్ల సామాజిక వర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు






# కలెక్టర్ దృష్టికి 58 వ డివిజన్ లోని కాలనీ వాసుల సమస్య

**- 22 ఏ నుంచి తమ కాలనీలను తొలగించాలి ... సానుకూలంగా స్పందించిన అధికారులు**

**-మాజీ కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్ నేతృత్వంలో అధికారులకు కాలనీవాసులు వినతి**

బాలాపూర్, మన వార్త మిర్రర్

మీర్పేట్ పరిధిలోని 58వ డివిజన్ లోని వివిధ కాలనీ వాసులు జీ వో 22ఏ వల్ల తీవ్ర ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని మాజీ కార్పొరేటర్ ఇంద్రవత్ రవి నాయక్ తెలిపారు. జీవో 22 ఏ ద్వారా వివిధ కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహసిల్దార్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. అధికారులు కూడా సానుకూలంగా స్పందించారని, త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందన్న ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. చింతలకుంట రెవిన్యూ సర్వే నంబర్ 1/2, 8 ఎకరాలలోని ప్రశాంతి హిల్స్, న్యూ బృందావన్ కాలనీ 260 ఫ్లాట్స్ 250 ఇండ్లు కట్టుకొని ప్రజలు నివసిస్తామన్నారని ఇంద్రావత్ రవి నాయక్ తెలిపారు. చింతలకుంట రెవెన్యూ సర్వేనెంబర్ 1/2ఆ 5 ఎకరాలు 119 ప్లాట్స్ 115 ఇండ్లు కట్టుకున్నారు దాదాపు 47 సంవత్సరాల నుండి నివసిస్తున్నారని, ఇండ్ల పర్మిషన్ తీసుకున్నారన్నారు. ఎల్ఆర్ఎస్ చెల్లించి, ఇళ్ల పై లోన్లు కూడా తీసుకున్నారన్నారు. 2017 వరకు రిజిస్ట్రేషన్ అయినప్పటికీ, 2017 ఫిబ్రవరిలో ప్రొబిటెడ్ ఏరియా గవర్నమెంట్ ల్యాండ్ అని పేర్కొన్నారు. అప్పటి నుండి రిజిస్ట్రేషన్లు చేయడం , పర్మిషన్ ఇవ్వడం నిలిపివేశారని తెలిపారు. కానీ బ్యాక్ డోర్ నుండి 2025 వరకు మున్సిపల్ పర్మిషన్ డోర్ నెంబర్ కూడా ఇచ్చారని ఇదేక్కడి న్యాయం? అంటూ ప్రశ్నించారు. ఆయా కాలనీలకు చెందిన 160 మంది తో కలిసి ఎమ్మార్వో ఆఫీస్ కి, కలెక్టర్ ఆఫీస్ కి వెళ్లి వినతి పత్రాలను అందజేసినట్లు తెలిపారు. 22ఏ జీవో వల్ల ఎవరికి ఏ సమస్య ఉన్న తీరుస్తామని రెవిన్యూ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్న నేపథ్యంలో తమ సమస్యను కూడా పరిష్కరించాలని అధికారులను కోరడం జరిగిందన్నారు. డిప్యూటీ కలెక్టర్ సానుకూలంగా స్పందించి రెండు వారాలలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని ఇంద్రావత్ రవి నాయక్ తెలిపారు.

# అస్తవ్యస్తమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ... తీవ్ర ఇబ్బందుల్లో జయశంకర్ కాలనీ వాసులు

**-డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం... కేఎల్ఆర్ తో మాట్లాడించి నిధులను మంజూరు చేయిస్తాం**

**-గత ప్రభుత్వంలో పాలకుల అవగాహన లోపం, కమీషన్ల కక్కుర్తి వల్లే ఈ దుస్థితి**

**- బడంగ్పేట్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నవారు మల్లారెడ్డి**

బాలాపూర్, మన వార్త మిర్రర్

బడంగ్ పేట సర్కిల్ పరిధిలో అల్మాస్ గూడ, జయశంకర్ కాలనీ వాసులు అస్థవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థ వల్ల తీవ్ర ఎదురుకుంటున్నారు. సోమవారం నాడు బడంగ్ పేట సర్కిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లా రెడ్డి, జయశంకర్ కాలనీ వాసుల తో కలిసి స్థానికంగా పర్యటించి డ్రైనేజీ సమస్యను పరిశీలించారు . ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను నవారు మల్లారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. జయశంకర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం సరిగ్గా చేపట్టలేదని, లెవలింగ్ సరైన విధంగా లేక పోవడం వల్ల డ్రైనేజీ నీరు ఇళ్ల నుంచి బయటకు రాకపోవడంతో తాము నానా అవస్థలు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడున్న డ్రైనేజీ వ్యవస్థను లెవలింగ్ చేయడానికి మరమత్తులను చేపట్టి జయశంకర్ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు నవారు మల్లారెడ్డి కి సూచించారు . జయశంకర్ కాలనీవాసులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ముఖ్యంగా గత బి ఆర్ ఎస్ పాలకులు అవగాహన లోపం తో సరైన ప్రణాళిక లేకుండా కాంట్రాక్టర్లతో కుమ్మక్కై కమిషన్ లకు కక్కుర్తి పడి అడ్డ గోలుగా డ్రైనేజీ నిర్మాణం



చేసినందు వల్లే ఇవాళ కాలనీ వాసులు నానా ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడిందని నవారు మల్లారెడ్డి అన్నారు. ఇప్పటికే ఈ సమస్య ను అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళామని స్థానికులకి పేర్కొన్నారు. చాలా రోజులుగా తాము ఎదుర్కొంటున్న ఈ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలంటే ముందుగా మురుగు నీరు బయటకు వెళ్లేలా గల్ఫర్ మిషన్ పెట్టాల్సిన అవసరముందని వారు తెలిపారు. ఆ తర్వాత కాలనీ లో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ మార్చి నూతన డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టాల్సి అవసరం ఉందని ఈ సందర్భంగా స్థానికులకు వివరించారు. అయితే జయశంకర్ కాలనీ పక్కన రోడ్ పైన ఉన్న ఆర్ వి ఆర్ కాలనీ,విశాఖ నగర్ పార్ట్,వై ఎస్ ఆర్ నగర్ కాలనీ 2 తదితర కాలనీల డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లకుండా జయశంకర్ కాలనీ రోడ్ నంబర్ 1 నుండి అంబేద్కర్ విగ్రహం వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ పూర్తిగా పని చేయక పోవడం వల్ల పైన నుండి వచ్చే మురుగు నీరు, వర్షం ద్వారా వచ్చే వరద నీరు వలన ఈ సమస్య తలెత్తిందన్న నవారు మల్లారెడ్డి, ఈ సమస్యను పరిష్కరించడానికి కాంగ్రెస్ పార్టీ తరపున మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కె ఎల్ ఆర్ దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. సంబంధిత అధికారుల తో కె ఎల్ ఆర్ ద్వారా మాట్లాడించి సమస్య పరిష్కారానికి నిధులు మంజూరికి కృషి చేయనున్నట్లు కాలనీ వాసులకు నవారు మల్లారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ కాలనీ అధ్యక్షుడు కె సంజీవ,జి లక్ష్మయ్య,శ్రీను చారి ,కె వంశీ,శంకర్,సుభాష్,శ్రీను,తిరుపతి,పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# వాటర్‌షెడ్ పనులపై విచారణకు కలెక్టర్‌కు వినతి

**-అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి- గణం నర్సింహా కురుమ**



యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామ పరిధిలో వాటర్‌షెడ్ ఆధ్వర్యంలో చేపట్టిన కుంటకట్టలు, చెక్‌డ్యామ్‌లు, ఇతర నీటి సంరక్షణ పనులపై సమగ్ర విచారణ చేపట్టాలని బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గణం నర్సింహ కురుమ కోరారు. ఈ మేరకు గ్రామ ప్రజల తరఫున జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు.కొత్తగూడెం గ్రామంలోని చెట్లగుట్ట (సర్వే నం.29), బొగ్గులగుట్ట (సర్వే నం.122), కుంకుడు గుట్ట (సర్వే నం.189) తదితర ప్రాంతాల్లో చేపట్టిన పనులకు ఎంత నిధులు మంజూరయ్యాయి, ఎంత ఖర్చు చేశారు, పనులు ఎంత మేరకు జరిగాయి, వాటి నాణ్యత ఎలా ఉంది అనే విషయాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని వినతిపత్రంలో కోరారు.అలాగే పనులకు సంబంధించిన అంచనాలు, వర్క్‌ఆర్డర్లు, కొలతల పుస్తకాలు (ఎంబీలు), బిల్లులు, చెల్లింపులు, పనుల పరిమాణం, అమలు చేసిన సంస్థలు లేదా కాంట్రాక్టర్ల వివరాలను పరిశీలించాలని కోరారు. కాగితాల్లో చూపిన పనులు వాస్తవంగా అదే స్థాయిలో జరిగాయా లేదా అనే విషయాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా పనులు చేపట్టిన భూములు ప్రభుత్వ/పోరంబోకు భూములా, ఇతర భూములా, వాటిలో పనులు చేపట్టేందుకు అవసరమైన అనుమతులు ఉన్నాయా అనే అంశాలను కూడా పరిశీలించాలని కోరారు.వినతిపత్రంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, తక్షణమే విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని డీఆర్డీఏ అధికారులను ఆదేశించినట్లు గణం నర్సింహ కురుమ తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల కార్యదర్శి కోడూరు బీరయ్య కురుమ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బాలగోని మల్లేశ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ జంగయ్య, కొత్తగూడెం గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ రొమ్ముల సత్తయ్య, కంకణాల గూడెం గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కర్తాల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి, పారదర్శక పాలనపై ప్రత్యేక దృష్టి

**రాయికల్ ఎంపీడీఓ బింగి చిరంజీవి**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 24

జగిత్యాల జిల్లా రాయికల్ మండల ఎంపీడీఓ బింగి చిరంజీవి రామోజీపేట్ గ్రామ పంచాయతీని సందర్శించి, గ్రామ పంచాయతీ అభివృద్ధి, పారదర్శకత, పారిశుద్ధ్యం, ప్రజలకు మెరుగైన సేవల అందించడంపై సంబంధిత అధికారులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు.

**1. జీపి ఆన్‌లైన్ నమోదు**

గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (జీపి--సాప్)(గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక )కు సంబంధించిన వివరాలను రెండు రోజులలోపు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. జీపి సాప్ లో గ్రామ పంచాయతీకి సంబంధించిన ప్రాథమిక వివరాలు, గ్రామ పంచాయతీ ప్రొఫైల్‌తో పాటు గత మూడు సంవత్సరాలలో చేపట్టాల్సిన (యాక్షన్ ప్లాన్) అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపట్టిన పనుల వివరాలు నమోదు చేయబడతాయి. ఈ సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచడం ద్వారా గ్రామ పంచాయతీల పాలనలో పారదర్శకత, జవాబు దారీతనం మరింత పెరుగుతుందని తెలిపారు.

**2. జీపీడీపీ -- 2026-27, 16వ ఆర్థిక సంఘం నిధుల ప్రణాళిక**

అన్ని గ్రామ పంచాయతీలలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ), 16వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించిన ప్రణాళికలను మూడు రోజులలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజల అవసరాలు, గ్రామ ప్రాధాన్యతలు, దీర్ఘకాలిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన జీపీడీపీ లను రూపొందించాలని సూచించారు.

**3. ప్రతి ఇంటి నంబర్‌కు మొబైల్ నంబర్ అనుసంధానం**

గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రతి ఇంటి నంబర్‌కు సంబంధిత కుటుంబ మొబైల్ నంబర్‌ను అనుసంధానం చేయాలని అధికారులకు సూచించారు. దీని ద్వారా ఇంటి పన్ను వివరాలు, మ్యుటేషన్‌కు సంబంధించిన సమాచారం, ఇతర గ్రామ పంచాయతీ సేవలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు సులభంగా అందించవచ్చని తెలిపారు. ఈ విధానం ద్వారా గ్రామ పంచాయతీ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజలకు వేగవంతమైన సేవలు అందుతాయని పేర్కొన్నారు.

**4. పారిశుద్ధ్యం, క్లోరినేషన్**

గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా గ్రామంలోని వీధులు, డ్రైనేజీలు, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా తాగునీటి వనరులు, అవసరమైన ప్రాంతాలలో క్లోరినేషన్ కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలని ఆదేశించారు.

**5. జలసిరి కార్యక్రమం పనులను వేగవంతం చేయాలి**

అన్ని గ్రామ పంచాయతీలలో జలసిరి కార్యక్రమం కింద చేపడుతున్న పంటకుంటలు, ఇంకుడు గుంతలు, ఊటకుంటలు తదితర నీటి సంరక్షణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, రైతులకు ఉపయోగకరంగా ఉండే నీటి వనరుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం గ్రామం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో చెప్పట్టిన అభివృద్ధి పనులు పరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ. సుష్మా, సర్పంచ్ మోహన్, నరేష్ పంచాయతీ కార్యదర్శి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో సత్తా చాటిన ఎబినేజర్ విద్యార్థులు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 24

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని ఎబినేజర్ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచారు. గత విద్యా సంవత్సరంలో నిర్వహించిన జాతీయ అబాకస్ పోటీలలో పాఠశాల విద్యార్థులు ప్రతిభతో మెరిశారు. 9వ తరగతి విద్యార్థి నాగ చైతన్య, 4వ తరగతి విద్యార్థిని శ్రీనిత్య, 6వ తరగతి విద్యార్థిని అనన్య, 2వ తరగతి విద్యార్థి పందిరి హానిషిత్ లు ఛాంపియన్‌షిప్ టైటిల్ సాధించారు. అదేవిధంగా జాతీయ స్పెల్ బీ పోటీలలో 6వ తరగతి విద్యార్థిని అనన్య రన్నరప్ గా, 4వ తరగతి విద్యార్థి విశ్వతేజ్ విజేతగా నిలిచి పాఠశాలకు పేరు తెచ్చారు. ఈ ఏడాది నిర్వహించిన స్పెల్ బీ నేషనల్ లెవల్ కాంపిటీషన్ కు ఎంపికై జాతీయ స్థాయిలో "బెస్ట్ పెర్ఫార్మర్" అవార్డును దక్కించుకోవడం తమకు ఎంతో గర్వకారణమని పాఠశాల కరస్పాండెంట్ ఇస్సాక్ అబ్రహం, ప్రిన్సిపాల్ సుసీ ఇస్సాక్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్య అతిథులుగా సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఆత్మ ఛైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, వార్డు సభ్యులు నిగ భూమేష్, మాజీ సర్పంచ్ మరిపెల్లి నారాయణ గౌడ్, మాజీ ఎంపీటీసీ కొమ్ముల ఆదిరెడ్డి, లు హాజరై విద్యార్థులను ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం పాఠశాల కరెస్పాండెంట్ ఇసాక్ అబ్రహం ను గ్రామ పెద్దలు శాలువాతో సన్మానించారు. విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.

# కల్వకుర్తిలో సర్ పై బీజేపీ విస్తృత కార్యశాల

**- కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన తల్లోజు ఆచారి**



కల్వకుర్తి, ఆగస్టు 24, వార్త మిర్రర్ ప్రతినిధి:-

కల్వకుర్తి మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్ అధ్యక్షతన "సర్ ప్రత్యేక సమగ్ర సవరణ" కార్యక్రమంపై భారతీయ జనతా పార్టీ విస్తృత కార్యశాల నిర్వహించారు.ఈ సమావేశానికి మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఉద్దేశం, విధి విధానాలపై పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. బూత్ స్థాయిలో కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.కార్యశాలలో సర్ ప్రత్యేక సమగ్ర సవరణ విస్తృత కార్యశాల ఇన్‌చార్జి రాంభూపాల్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గ ప్రసాద్, నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, బీజేపీ సీనియర్ నాయకులు కృష్ణ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్, ఎన్. శేఖర్ రెడ్డి, రహమతుల్లా, మండల ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, మండల ఉపాధ్యక్షులు బాలకృష్ణ, అంజన్ రెడ్డి, బాలరాజు గౌడ్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి, బీసీ మోర్చా మండల అధ్యక్షులు కృష్ణయ్య, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు మోహన్ నాయక్, బి. శంకర్ గౌడ్, సురేష్ గౌడ్, వెంకటేష్, శివతో పాటు వివిధ మోర్చాల నాయకులు, బూత్ అధ్యక్షులు, సర్ శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు,ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో రక్షబందన్



వార్త మిర్రర్ జగిత్యాల ఆగష్టు 24

జగిత్యాల పట్టణం లోని వివేకానంద విద్యానగర్ కమ్యూనిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు భాగ్యరాజ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన తృతీయ వార్షికోత్సవంలో ఆహ్వానితులుగా పాల్గొని రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది వరకు మహిళలు70 మంది వరకు పురుషులు పాల్గొన్నారు. సమరసత వేదిక సభ్యులు చిట్ల గంగాధర్, సోమిరెడ్డి భూమా రెడ్డి, ఇల్లెందుల పురుషోత్తం, బోట్ల రత్నయ్య, పుప్పాల రాజేష్, విశ్వకర్మ సత్సంగ్ అధ్యక్షులు వంగల భాస్కర చారి, సభ్యులు పాల్గొన్నారు.

# కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో అనాథ పాఠశాల విద్యార్థులకు ప్రసాద వితరణ



మన వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

కృష్ణగోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం అనాథ పిల్లలకు అల్పాహారం (టిఫిన్) పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 300 మంది పిల్లలకు అల్పాహారాన్ని స్వీకరించారుఈ కార్యక్రమంలో కృష్ణగోపాల్ సేవా సమితి సభ్యులందరూ పాల్గొన్నారు. కృష్ణ గోపాల్ సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ అనాథ చిన్నారుల ఆకలిపించాలనుకునేవారు మా సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యమై సహాయం చేయాలనుకుంటే, వెంటనే మా కృష్ణగోపాల్ సేవా సమితి మొబైల్ నంబర్‌ను సంప్రదించండి: 8106876999



# అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 24

సోమవారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ఐదవ వార్డ్ లోని రెండవ అంగన్వాడి కేంద్రంలో ఆరు నెలల నిండిన జక్కుల విహాన్ కు అన్నప్రాసన నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ అంగన్వాడి సేవలో గర్భిణీగా తెలిసిన రోజు నుండే ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, గర్భిణిగా ఉన్నప్పుడు నాలుగు సార్లు ఆసుపత్రి చికిత్సలు చేయించుకోవాలని, పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టాలని తల్లికి ఆపరేషన్ అయినచో కంగారు పద్ధతిలో తల్లి పై పడుకోబెట్టి బిడ్డకు ముర్రు పాలు పట్టాలని, ముర్రు పాలు చాలా శక్తివంతమైన వని, బిడ్డకు ఆరు నెలలు నిండే దాకా తల్లిపాలు మాత్రమే పట్టాలని ఏడవ నెలనుండి బిడ్డకి అంగన్వాడిలో ఇచ్చే బాలామృతం తో అన్నప్రాసన చేస్తూ నెలకి 16 కోడిగుడ్లు బాలామృతం ఇవ్వబడుతుందని తెలియపరచినారు. ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రమాదేవి, పద్మ, ఉమాదేవి, తల్లులు, ప్రీస్కూల్ పిల్లలు హాజరు అయినారు.





# చౌటుప్పల్ లో దారుణ హత్య కేసును ఛేదించిన పోలీసులు!

**సీఐ మన్మథ కుమార్, ఎస్సై లు కె. యాదగిరి, పి. రవీందర్, బి. అజయ్ భార్గవ్,డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 24చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామం లోని శనగలగుట్ట వద్ద అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రాపోలు దానయ్య (36) దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసుల వివరాల ప్రకారం అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన దానయ్య భార్య రాపోలు శారద (34)కి, ఆమె స్వంత బావ కుమారుడైన రాపోలు శివ (19)తో అక్రమ సంబంధం ఏర్పడింది. తమ వివాహేతర సంబంధానికి భర్త దానయ్య అడ్డుగా ఉన్నాడని భావించిన శారద, ప్రియుడు శివతో కలిసి అతని అంతమొందించేందుకు పథకం వేసింది. ?ఈ నెల 23న మధ్యాహ్నం సమయంలో పంతంగి వద్ద దానయ్యపై ముందుగా రాయితో దాడి చేసి, ఆపై కర్రతో తలపై తీవ్రంగా కొట్టడంతో దానయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న చౌటుప్పల్ డీఎస్పీ పి. మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో, ఇన్స్పెక్టర్ జి. మన్మథ కుమార్ నాయకత్వంలో పోలీసులు క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో ఘటనా స్థలానికి చేరుకుని కీలక ఆధారాలు సేకరించారు.చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు నిందితులైన రాపోలు శివ, రాపోలు శారదలను వెంటనే అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించారు. నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు వారికి రిమాండ్ విధించింది. కేసును త్వరితగతిన ఛేదించిన ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్, ఎస్సైలు కె. యాదగిరి, పి. రవీందర్, బి. అజయ్ భార్గవ్, సిబ్బంది అశోక్, ఉదయ్, జంగయ్యలను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# అన్ని రంగాలలో నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం

## -బడంగ్‌పేట్ సర్కిల్‌లో అభివృద్ధి పనులకు మాజీ మంత్రి సబితమ్మ శంకుస్థాపన

బాలాపూర్, మన వార్త మిర్రర్

ప్రజల అవసరాలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆమె సోమవారం శంకుస్థాపన చేశారు.బడంగ్‌పేట్‌లోని ఏజీఆర్ కాలనీలో రూ.36 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు, నాదర్‌గుల్ శాంతి నగర్ కాలనీలో రూ.16 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు, గుర్రంగూడ జీబీఆర్ కాలనీలో రూ.13 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు.మొత్తం రూ.65 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులతో ఆయా కాలనీలలో ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. కాలనీలలో మౌలిక వసతులను బలోపేతం చేయడంతో పాటు ప్రజల రోజువారీ అవసరాలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించేందుకు ఈ పనులు చేపడుతున్నారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు.






# మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం...



డిజిటల్ ప్రపంచంలో మహిళలకు కొత్త అవకాశాలు ఎలా తెరుచుకుంటున్నాయో చూపించే మంచి ఉదాహరణ వుమెనియా కార్యక్రమం. ఇది మహిళలు తమ ప్రతిభను పెద్ద మార్కెట్‌లో చూపించుకునే మార్గాన్ని సులభం చేస్తోంది. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం... ఇప్పటికే 2.1 లక్షల మంది చేరారు. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం... ఇప్పటికే 2.1 లక్షల మంది చేరారు వుమెనియా అనే ఇనిషియేటివ్ ద్వారా మహిళా ఎంట్రప్రెన్యూర్స్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ (ఎస్‌హెచ్‌జీస్) తమ ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలుదారులకు నేరుగా అమ్మగలుగుతున్నారు. ఇది జిఈఎం ప్లాట్‌ఫామ్ ద్వారా జరుగుతుంది. ఇందులో హ్యాండీక్రాఫ్ట్స్, హ్యాండ్లూమ్, జ్యూట్, కాయిర్, హోమ్ డెకోర్, ఆఫీస్ ఫర్నిషింగ్స్ వంటి విభాగాలు ఉన్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 2.1 లక్షల మహిళ ఎంఎస్ఈలు జిఈఎంలో నమోదు అయ్యి, 13.7 లక్షల ఆర్డర్లు సాధించారు. ప్రభుత్వ ఈ మార్కెట్‌ప్లేస్ (జిఈఎం) అనేది ఒక ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్. ఇందులో సెంట్రల్, స్టేట్ మినిస్ట్రీలు, డిపార్ట్‌మెంట్లు, ఆర్గనైజేషన్స్, పబ్లిక్ సెక్టార్ యూనిట్స్, పంచాయతీలు, కోఆపరేటివ్స్ తమ అవసరాల కోసం వస్తువులు, సేవలు కొనుగోలు చేస్తాయి. 2016లో "మినిమమ్ గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్" అనే విజన్‌తో ఇది ప్రారంభమైంది. ఇది పేపర్‌లెస్, క్యాష్‌లెస్, కాంటాక్ట్‌లెస్ విధానంలో పనిచేస్తుంది. దేశమంతటా ఉన్న విక్రేతల నుంచి నేరుగా కొనుగోలు చేయడం సులభమైంది. భారతదేశంలో పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ ఒక పెద్ద మార్కెట్. జిఈఎం ద్వారా డిజిటల్ కొనుగోళ్లు పెరగడంతో పారదర్శకత పెరిగింది.

# రైలు ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్!



రైలు ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్! ఏప్రిల్ 28 నుండి ఈ రైళ్లు బంద్.. మీ టికెట్ క్యాన్సిల్ అయిందేమో చూసుకోండి! ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ రైలు ప్రయాణికులకు చేదువార్త! విజయవాడ డివిజన్ పరిధిలోని రాయనపాడు యార్డ్ రీమోడలింగ్ పనుల కారణంగా దక్షిణ మధ్య రైల్వే భారీ నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 28 నుండి మే 5 వరకు పలు కీలక రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారిక ప్రకటన విడుదల చేసింది. మీరు ఈ తేదీల్లో ప్రయాణం ప్లాన్ చేసుకుంటున్నారా? అయితే ఏ రైళ్లు రద్దు అయ్యాయో, ఆ వివరాలేంటో ఇప్పుడే తెలుసుకోండి! ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ -- దువ్వాడ సెక్షన్‌లో రాయనపాడు యార్డ్ రీమోడలింగ్ పనులు చేపట్టనున్నారు. ఈ నాన్-ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా రైళ్ల రాకపోకలకు ఆటంకం కలగనుంది. ప్రయాణికుల భద్రత, రైల్వే వ్యవస్థ ఆధునీకరణలో భాగంగా ఈ పనులను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ రద్దు చేసిన రైళ్లలో విజయవాడ నుండి సికింద్రాబాద్, గుంటూరు, భద్రాచలం వంటి ప్రధాన

# ఫ్లిప్‌కార్ట్ భారీ శుభవార్త.. కస్టమర్లకు రూ.10 లక్షల లోన్!




మీ ఫోన్‌లో ఫ్లిప్‌కార్ట్ యాప్ ఉందా? అయితే మీకు గుడ్ న్యూస్. మీరు ఏకంగా రూ. 10 లక్షల వరకు లోన్ పొందొచ్చు. ఎలానో తెలుసుకోండి. మీరు లోన్ తీసుకోవాలని అనుకుంటున్నారా? అయితే గుడ్ న్యూస్. మీ ఫోన్‌లో ఫ్లిప్‌కార్ట్ ఉంటే చాలు.. ఏకంగా రూ.10 లక్షల వరకు లోన్ పొందొచ్చు. ఎలా అని అనుకుంటున్నారా? అయితే ఈ వివరాలు తెలుసుకోవాల్సిందే. ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ కేవలం వస్తువుల విక్రయానికే, ఆన్‌లైన్ షాపింగ్‌కు మాత్రమే పరిమితం కాకుండా, ఇప్పుడు తన వినియోగదారులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కూడా సిద్ధమైంది. పలు ఫైనాన్స్ కంపెనీలతో కలిసి ఫ్లిప్‌కార్ట్ రూ. 10 లక్షల వరకు వ్యక్తిగత రుణాలను (గ్రవతీంశీఙఖ్రీ రాశ్మీఖఅం) అందిస్తోంది. అత్యవసర ఆర్థిక అవసరాల కోసం బ్యాంకులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, యాప్ ద్వారానే ఈ రుణం పొందే వెసులుబాటు ఉండటం విశేషం. ఇక్కడ ఫ్లిప్‌కార్ట్ నేరుగా రుణాలు ఇవ్వదు. ఇది మీడియేటర్ మాత్రమే. ఫైనాన్స్ కంపెనీలు లేదా బ్యాంకులు రుణాలు ఇస్తాయి. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ ఫ్లిప్‌కార్ట్ యాప్‌లోని సమాచారంప ప్రకారం.. ఈ పర్సనల్ లోన్ కేవలం నిమిషాల వ్యవధిలోనే ఆమోదం పొందుతుంది. అర్హత కలిగిన వినియోగదారులకు గరిష్టంగా రూ. 10 లక్షల వరకు లోన్ ఇచ్చేలా ఎల్అండ్‌టీ ఫైనాన్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఎటువంటి ఫిజికల్ డాక్యుమెంటేషన్ లేకుండా, పూర్తి డిజిటల్ ప్రక్రియ ద్వారా ఈ రుణాన్ని పొందవచ్చు. ఇది ముఖ్యంగా జీతం పొందే ఉద్యోగులకు , ఇప్పటికే ఫ్లిప్‌కార్ట్ సేవలను వాడుతున్న వారికి మంచి అవకాశం. ఫ్లిప్‌కార్ట్ నుంచి పర్సనల్ లోన్ ఎలా పొందాలో ఇప్పుడు తెలుసుకుందాం. మీరు ముందుగా ఫ్లిప్‌కార్ట్ యాప్‌లోకి వెళ్లాలి. అక్కడ కింద అకౌంట్ అనే ఆప్షన్ ఎంచుకోవాల్సి. ఆ తర్వాత మీకు ఫైనాన్స్ ఆప్షన్స్ కనిపిస్తాయి. ఇందులో ప్రిఅప్రూవ్డ్ సూపర్ క్యాష్ బ్యాలెన్స్ అనే ఆప్షన్ ఉంటుంది. దీనిపై క్లిక్ చేయాలి. ఇప్పుడు రూ.10 లక్షల వరకు లోన్ పొందొచ్చనే ఆప్షన్ మీకు కనిపిస్తుంది. ఇందులో మీరు మూడు స్టెప్‌లు పూర్తి చేయాల్సి ఉంటుంది. మొదటగా మీ వివరాలను అందించాల్సి ఉంటుంది. పేరు, పాన్ కార్డు వంటి వివరాలు ఇవ్వాలి.




తర్వాత మీ లోన్ అర్హత అనేది తెలుస్తుంది. మీకు ఎలిజిబిలిటీ ఉంటే.. ఎంత వరకు లోన్ పొందొచ్చొ మీకు కనిపిస్తుంది. లేదంటే లేదు. మీకు అర్హత వస్తే.. ఎంత మొత్తం లోన్ పొందాలని అనుకుంటున్నారో.. సెలెక్ట్ చేసుకోవాలి. తర్వాత ప్రొసీడ్ కొట్టాలి. ఇప్పుడు మీకు ఈఎంఐ ఆప్షన్లు కనిపిస్తాయి. మీకు నచ్చిన టెన్యూర్, ఈఎంఐ ఆప్షన్ ఎంచుకోవచ్చు. తర్వాత ఓకే చేయాలి. 5/7

**డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్**

ఇక చివరి స్టెప్. ఇక్కడ మీరు లోన్ ఈఎంఐ ఆటోమెటిక్‌గా కట్ అవ్వడానికి మీ బ్యాంక్ అకౌంట్ నుంచి డబ్బులు కట్ చేసుకునేందుకు ఫైనాన్స్ కంపెనీకి అనుమతి ఇవ్వాలి. డెబిట్ కార్డు అవసరం అవుతుంది. ఈ ప్రాసెస్ పూర్తి చేస్తే తర్వాత మీ అకౌంట్‌లోకి డబ్బులు జమ అవుతాయి. ఇలా మీరు సులభంగానే లోన్ పొందొచ్చు. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ రుణ రేట్ల విషయానికి వస్తే, ఫ్లిప్‌కార్ట్ లోన్లపై వడ్డీ సుమారు 9.99 శాతం నుండి ప్రారంభమవుతుంది. మీ క్రెడిట్ హిస్టరీ , ఆదాయాన్ని బట్టి ఈ రుణ రేటు 22 శాతం వరకు మారవచ్చు. లోన్ తిరిగి చెల్లించడానికి 7 నెలల వరకు గడువును (ఎవఅబతీవ) ఎంచుకోవచ్చు. దీనివల్ల నెలకు కట్టే ఈఎంఐ భారం కూడా తక్కువగా ఉంటుంది. ప్రాసెసింగ్ ఫీజు కూడా లోన్ మొత్తంలో 2 శాతం వరకు ఉండొచ్చు. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ పెళ్లిళ్లు, వైద్య ఖర్చులు, ఇంటి మరమ్మతులు లేదా విద్యా అవసరాల కోసం అత్యవసరంగా డబ్బు కావాలనుకునే వారికి ఫ్లిప్‌కార్ట్ రూ. 10 లక్షల లోన్ ఒక మంచి ఎంపిక. అయితే లోన్ తీసుకునే ముందు వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజు , ఇతర షరతులను జాగ్రత్తగా చదవాలి.

# అంతుచిక్కని బంగారం ధరలు... రాత్రికి రాత్రే ఎందుకీ మార్పు?



బంగారం ధరల ట్రెండ్ అస్సలు అంతుచిక్కట్లేదు. కొద్ది రోజులుగా ఇదే పరిస్థితి. పెరిగితే భారీగా పెరుగుతున్నాయి. తగ్గితే అంతే భారీగా తగ్గుతున్నాయి. దీంతో బంగారం ధర ఎటువైపు పయనిస్తుందో పసిగట్టలేకపోతున్నారు. వచ్చేవారమే అక్షయతృ ఎవ్వర్రా మీరు ఇంత చిల్లరగా ఉన్నారు..! కార్లతో కొట్టుకున్న స్నేహితుల అచ్చం భారీ బడ్జెట్ యాక్షన్ సినిమా క్లైమాక్స్‌ను తలపించేలా జరిగిన ఓ భయంకరమైన ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. 40ఏళ్ల వనవాసం తర్వాత ఇంటికి మావోయిస్టు అగ్రనేత.. అన్న అంటూ జనం ఆత్మీయ స్వాగతం 40 సంవత్సర తర్వాత స్వగ్రామానికి చేరుకున్న మాజీ మావోయిస్టు దేవ్ జీ(తిపిరి తిరుపతి)కిఘన స్వాగతం పలికారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు. ఒకప్పుడు కలిసే ఉన్న ఈ జిల్లా ఇప్పుడు జగిత్యాల జిల్లాగా విభజించబడింది. ఈ జిల్లాలోని కోరుట్లలో భావోద్వేగ దృశ్యాలు చోటుచేసుకున్నాయి. ఎవరా వ్యక్తి నర్సింగ్ విద్యార్థినిపై అత్యాచారం.. గ్యాంగ్ రేప్ చేసి చివరికి ఆ అమ్మాయిని ఏం చేశారో తెలుసా.. వరంగల్ రాయపర్తి గిరిజన తండాలో 21 ఏళ్ల యువతి సామూహిక అత్యాచారం అనంతరం అనుమానాస్పద మృతి, కుటుంబం ఆత్మహత్య కాదని ఆరోపణలు, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభం భారీగా తగ్గనున్న గ్యాస్ సిలిండర్ ధర.. మోదీ ప్లాన్ అదిరింది.. ఏకంగా రూ. రూ. 317 ఢమాల్.. ఎల్పీజీ, పీఎన్‌జీలపై పన్నులను తొలగించాలని కోరుతూ వాణిజ్య, పారిశ్రామిక మండలి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాసింది. పన్నును తొలగిస్తే గ్యాస్ ధరలు తగ్గి, సామాన్యులకు బిగ్ రిలీఫ్ ఉంటుందని ఆ సంస్థ పేర్కొంది. యుద్ధం ఆగింది.. సీజ్ ఫైర్ ముందు అసలేం జరిగింది ? బాబోయ్.. మాకొద్దు బంగారం అంటున్న మహిళలు.. రేటు పెరిగినందుకు కాదు.. అసలు కారణం ఇదే! ఎంత బంగారం ఉన్న మహిళలకు ఇంకా బంగారం కొనాలని ఉంటుంది. బంగారం కొనిస్తామని భర్తలు అంటున్న వద్దంటున్నారు. కారణం బంగారం రేటు పెరగడం కాదంట. ఎందుకు మహిళలు బంగారం వద్దంటున్నారో తెలుసుకుందాం. మరణించిన వారికి జీతాలు! కరీంనగర్ పోలీస్ శాఖలో రూ. 1.40 కోట్ల భారీ కుంభకోణం.. వెలుగులోకి షాకింగ్ నిజాలు! మరణించిన సహోద్యోగుల పేరుతో గత నాలుగేళ్లుగా ప్రభుత్వ ఖజానాను కొల్లగొడుతున్న వైనం వెలుగులోకి రావడంతో పోలీస్ శాఖ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఇవాళ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉన్న అప్‌డేట్స్,